RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక

## మంచిమాట
జ్ఞాపకాలతోనే జీవించేవారు
వయసు చిన్నదైనా వృద్ధులే.
భవిష్యత్తు గురించి యోచించేవారు
వయసు మీదబడ్డా యువకులే.

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 173
ఆదివారం, జూన్ 07, 2026, పేజీలు - 4 వెల : 2/-

# ఫాంహౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధం

## : సీఎం రేవంత్‌రెడ్డి



రంగారెడ్డి, జూన్6 : బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. ఈరోజు (శనివారం) కోహెడలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఫ్రూట్ మార్కెట్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లకు శంకుస్థాపన చేశారు. రూ.2 284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కాళేశ్వరంలో చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరానికి రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వం..కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. తాము వికాసం వైపు నడిపిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కేవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు. ఈనెల 15వ తేదీ తర్వాత వడ్లు కొనకపోతే మోదీ సర్కార్ సంగతి చూస్తామని హెచ్చరించారు. తమకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు.

# హిట్లర్ స్ఫూర్తితోనే హైడ్రా..

## సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్, జూన్6 :హైదరాబాద్‌లో హైడ్రా ఏర్పాటు చేయడం, దానికి ఆ పేరు పెట్టడంపై తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా పేరు పెట్టేందుకు హిట్లర్ స్ఫూర్తి అని స్పష్టం చేశారు. హైడ్రా వచ్చిన తర్వాత అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లాలంటేనే భయపడు తున్నారని పేర్కొన్నారు. ఇక డ్రగ్స్ నివారణకు దేశంలోనే అత్యుత్తమమైన ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశం మొత్తం ఇంట్రెస్టింగ్‌గా చూస్తోందని చెప్పారు.తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన హైడ్రా .. దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారిన సంగతి తెలిసిందే. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఆక్రమించి కట్టిన నిర్మాణాలను.. నిర్దాక్షిణ్యంగా హైడ్రా అధికారులు కూల్చేస్తున్నారు. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగులు పెడుతున్నాయి. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ హైడ్రాను.. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. ఇక తెలంగాణలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా హైడ్రా తరహా వ్యవస్థను తీసుకురావాలని జనాలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు సంబంధించి హైడ్రా పేరు మార్మోగుతూ ఉంది. 2023 చివర్లో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడిన తర్వాత.. 2024 జూలైలో హైడ్రాను ఏర్పాటు చేస్తూ.. రాష్ట్ర సర్కార్ అధికారికంగా ప్రకటించింది.

### మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు..

# పాల్గొన్న కేటీఆర్




కౌలాలంపూర్: బీఆర్ఎస్ మలేషియా శాఖ , మలేషియా తెలంగాణ అసోసియేషన్ (మైటా) ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులుబీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాలా కౌలాలంపూర్ నగరంలోని ఎంఈసీసీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అంతకుముందు కేటీఆర్‌కు అక్కడి ప్రవాస తెలంగాణ వాసులు, బీఆర్ఎస్ శ్రేణులు, తెలుగు సంఘాల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కేటీఆర్ రాకతో మలేషియాలోని తెలంగాణ సమాజంలో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

## మలేషియా కంపెనీలు తెలంగాణలో

# పెట్టుబడులు పెట్టాలి



హైదరాబాద్, జూన్6 : తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల పరిస్థితులు ఉన్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మలేషియా కంపెనీలు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేలా ముందుకు రావాలని సూచించారు. ప్రపంచ స్థాయి 'సెమీ కండక్టర్ ఎకోసిస్టం' అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని వెల్లడించారు. హైదరాబాద్‌ను చిప్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. సెమీ కండక్టర్, ఏఐ, ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్'గా మార్చేందుకు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పెనాంగ్‌కు ఉన్న సెమీ కండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ అనుభవం తెలంగాణకు ఉపయోగ పడుతుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ -- మలేషియా మధ్య సాంకేతిక, పెట్టుబడి సహకారాన్ని బలోపేతం చేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. మలేషియా ప్రతినిధి వైబీ జగదీప్ సింగ్ దియో తెలంగాణతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు.

### టీఎంసీలో సంక్షోభం వేళ మమతా సంచలన నిర్ణయాలు..

# మేనల్లుడి రెక్కలు కత్తిరించిన దీదీ



బెంగాల్: మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పనితీరుపై టీఎంసీలోని చాలా మంది నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం పార్టీలో అంతర్గత సంక్షోభానికి ఆయన వైఖరే కారణ మని, తాము దీదీకి వ్యతిరేకం కాదని తిరుగు బాటు వర్గం అంటోంది. ఇప్పటికీ మమతాయే తమ నాయకురాలని చెబుతున్నారు. పార్టీలో ముసలం పుట్టి నిలువునా చీలిపోవడంతో మమతా బెనర్జీ చర్యలకు నడుం బిగించారు. అసమ్మతికి కేంద్ర బిందువుగా మారిన తన మేనల్లుడి అధికారాలకు ఆమె అడ్డుకట్ట వేశారు.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఆవిర్భావం తర్వాత మొదటిసారి తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పరిస్థితి చేజారుతుండటంతో అధినేత్రి మమతా బెనర్జీ చక్కదిద్దుకునేందుకు చర్యలకు ఉపక్రమించారు. సంస్థాగతంగా పార్టీని 360 డిగ్రీల్లో ప్రక్షాళనకు నడుంబిగించారు. ఇందులో భాగంగా పార్టీలో అసంతృప్తికి, తిరుగుబాటుకు ప్రధాన కారణమైన తన మేనల్లుడు, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ రెక్కలు కత్తిరించారు. ఒకప్పుడు ఆయన మాటే శాసనంగా సాగిన అభిషేక్.. ఇకపై మరో ఇద్దరు జాతీయ ప్రధాన కార్యదర్శులతో కలిసి పనిచేయాల్సి ఉంటుంది. తన సన్నిహిత ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, డోలా సేన్‌లను ఆ స్థానంలో నియమించింది. ఏదైనా నిర్ణయాన్ని ముగ్గురు కలిసి తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అభిషేక్ కూడా చర్యలకు అతీతుడు కాదనే సందేశం దీదీ పంపారు.తృణమూల్‌లో ప్రస్తుత తిరుగుబాటును, మమతా బెనర్జీకి కంటే ఎక్కువగా అభిషేక్ బెనర్జీకి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబటుగా చూస్తున్నారు. అసెంబ్లీ ఫలితాల తర్వాత జరిగిన ఒక సమావేశంలో ఎన్నికల్లో తన మేనల్లుడి పాత్రను అభినందించాలని నాయకులను మమతా బెనర్జీ కోరినట్లు సమాచారం. పార్టీ ప్రజాదరణ కోల్పోవడానికి అభిషేక్ బెనర్జీ వైఖరే ప్రధాన వర్గాలు తెలిపాయి.

# వందల ఎకరాల భద్రాచలం భూములు కబ్జా..

## ఏపీ మంత్రికి తెలంగాణ మంత్రి కొండా సురేఖ లేఖ



హైదరాబాద్, జూన్6 :ఏపీ దేవాదాయ శాఖ మంత్రికి తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి లేఖ రాశారు. భద్రాచలం ఆలయ భూములను కబ్జా బారి నుంచి రక్షించాలని ఆమె కోరారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఏపీలో ఉన్న భద్రాచలం భూములను పరిరక్షించాలని మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు. అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల వందలాది ఎకరాల భూములను ఆక్రమణదారులు కబ్జా చేసి.. అక్రమంగా ఇళ్లను నిర్మిస్తున్నారని లేఖలో మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో.. భద్రాచలం మండలంలో కొన్ని గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్లాయి. భద్రాచలం ఆలయం మాత్రం తెలంగాణ భూభాగంలోనే ఉండిపోయింది. అయితే భద్రాచలం సీతారామ ఆలయానికి సంబంధించిన కొన్ని భూములు మాత్రం.. ఏపీలోకి వెళ్లిన గ్రామాల్లో ఉండిపోయాయి. ఈ క్రమంలోనే భద్రాచలం ఆలయ భూములపై కబ్జారాయుళ్ల కన్ను పడింది. దీంతో వాటిని ఆక్రమించడం మొదలుపెట్టారు. దీంతో ఆ భూములు ఆలయానికి సంబంధించినవని హైకోర్టు తేల్చి చెప్పింది. కానీ ఆ ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు ప్రయత్నించగా.. స్థానికులు భౌతిక దాడులకు దిగడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే తాజాగా మంత్రి కొండా సురేఖ ఏపీ మంత్రికి లేఖ రాశారు.భద్రాచలం ఆలయ భూముల రక్షణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి.. తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. తాజాగా ఒక లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉన్న భద్రాచలం ఆలయ భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను అడ్డుకోవాలని కోరారు. పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న రాములోరి వందల ఎకరాల భూములను హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రక్షించాలని కొండా సురేఖ ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ భూములను ఆక్రమించిన వారిని అక్కడి నుంచి తరలించి.. వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 1878 అక్టోబర్ 12వ తేదీన భద్రాచలం రాముడి కోసం.. సోమరాజు పురుషోత్తమ దాసు అనే భక్తుడు తనకు ఉన్న 917 ఎకరాల భూమిని రిజిస్టర్డ్ వీలునామా ద్వారా ఆలయానికి బహుకరించినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. అప్పటి నుంచి ఆ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు, యాజమాన్య హక్కులు అన్నీ భద్రాచలం ఆలయ దేవస్థానం పేరు మీదే ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆ భూమి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లా పురుషోత్తపట్నం గ్రామ పరిధిలోకి వెళ్లాయని తెలిపారు.

## 'బరాబర్ ఇది మా జాగీరే.. ఆ భూమిని వెంటనే ప్రభుత్వానికి ఇవ్వాలి'..


# పవన్ వ్యాఖ్యలకు కవిత కౌంటర్



హైదరాబాద్, జూన్6 :జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోటి చెరువు శిఖం భూమిని కబ్జా చేశారని, దాన్ని వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పవన్ ఇటీవల చేసిన 'తెలంగాణ మీ అయ్య జాగీరా' అనే వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఇది అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తమ జాగీరేనని స్పష్టం చేశారు. గద్దర్‌కు కారు కొనివ్వడంపై పవన్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టిన ఆమె.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ భూదందాలను తీవ్రంగా విమర్శించారు.తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు రేపుతూ.. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్‌పై వస్తున్న కోటి చెరువు కబ్జా ఆరోపణలను ప్రస్తావిస్తూ ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. 'ఒకవేళ నేను చెరువును ఆక్రమించానని రుజువైతే వెంటనే ఆ భూమిని తెలంగాణ ప్రభుత్వానికి రాసిస్తానని పవన్ కల్యాణ్ గతంలో ప్రగల్భాలు పలికారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అధికారిక రికార్డులు అది స్పష్టంగా చెరువు శిఖం భూమి అని చెబుతున్నాయి. కాబట్టి పవన్ కల్యాణ్ వెంటనే తన మాట నిలబెట్టుకుని, ఆ భూమిని ప్రభుత్వానికి అప్పగించాలి. అక్కడ అక్రమంగా వేసిన కంటైనర్లు, మట్టిని తక్షణమే తొలగించాలి' అని డిమాండ్ చేశారు.ఈ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనేక అవకతవకలు, తప్పిదాలు దొర్లాయని కవిత ఆరోపించారు. పవన్ కల్యాణ్ పేరిట జరిగిన రిజిస్ట్రేషన్‌లో కేవలం 3 ఎకరాలు మాత్రమే శిఖం భూమి అని, మిగిలిన 7 ఎకరాలు మాగాణి అని చూపించారని ఆమె పేర్కొన్నారు. అయితే.. ఇరిగేషన్ రికార్డుల ప్రకారం ఆ మొత్తం 10 ఎకరాల భూమి కూడా శిఖం పరిధిలోకి వస్తుందని దీనికి సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు.ఇటీవల హైదరాబాద్ వేదికగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తెలంగాణ మీ అయ్య జాగీరా? అంటూ చేసిన వ్యాఖ్యలపై కవిత ఘాటుగా స్పందించారు. 'ఇది బరాబర్ మా జాగీరే.. 1 200 మంది అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల పాటు కడుపు కట్టుకుని పోరాడి తెచ్చుకున్న తెలంగాణ గడ్డ ఇది.

# ట్రంప్‌తో స్నేహాన్ని అడ్డుపెట్టుకుని పాకిస్థాన్ కుట్రలు..

## ఐరాసలో చైనా, పాక్‌లకు ఊహించని షాకిచ్చిన అమెరికా



అమెరికా :పాకిస్థాన్ తీవ్ర అంతర్గత సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కొండెక్కి కూర్చున్న నిత్యావసర ధరలు ఓవైపు.. బలూచిస్థాన్ ఉద్యమం, తెహ్రీక్ ఇ తాలిబన్ వంటి ఉగ్ర సంస్థల దాడులు పాక్‌కు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా యి. ఈ నేపథ్యంలో బలోచ్‌ల ఉద్యమాన్ని ఎలాగైనా అణచివేయాలనే ఉద్దేశంలో ఉన్న దాయాది.. దానిపై ఐక్యరాజ్యసమితిలో ఉగ్రవాద సంస్థగా ముద్రవేయించడానికి చేసిన ప్రయత్నాలకు తాజాగా గండిపడింది. చైనా సహకారంతో పాక్ ఓ తీర్మానాన్ని భద్రతా మండలిలోకి తీసుకొచ్చింది. కానీ, దీనిని ఫ్రాన్స్, బ్రిటన్‌లు, అమెరికా వ్యతిరేకించాయి. రష్యా మాత్రం తటస్థంగా ఉండిపోయింది.బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసం ఉద్యమిస్తోన్న బలూచ్ లిబరేషన్ ఆర్మీని (బీఎల్ఏ) ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలన్న పాకిస్థాన్, చైనా ప్రయత్నాలకు అమెరికా చెక్ పెట్టింది. ఈ ప్రయత్నాలను ఐక్యరాజ్య సమితిలో అడ్డుకున్న అమెరికా.. ఐరాస 1267 జాబితాలో బీఎల్ఏను ఉగ్రసంస్థగా ప్రకటించేందుకు తగిన ఆధారాలు లేవని పేర్కొంది. అల్‌ఖైదా, ఐసిస్ వంటి ఉగ్రవాద సంస్థలతో బీఎల్ఏకు సంబంధాలున్నాయని నిరూపించేందుకు తగిన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది. ఈ విషయంలో చైనా, పాకిస్థాన్‌లు చేసిన ప్రతిపాదనను తిరస్కరించింది.డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అగ్రరాజ్యంతో మెరుగుపడుతున్న సంబంధాలను అడ్డం పెట్టుకుని బలూచ్ లిబరేషన్ ఆర్మీని ఉగ్రసంస్థల జాబితాలో చేర్చాలని భావించిన పాక్ ఆశలపై నీళ్లుజల్లినట్టయ్యింది.

# బీరంగూడలో ఎమ్మెల్యే జిఎంఆర్, నందారం నరసింహ గౌడ్ సుడిగాలి పర్యటన: కాలనీల అభివృద్ధికి బాటలు







**అమీన్‌పూర్, జూన్ 06:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్‌ఎంసి పరిధిలో బీరంగూడ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్), అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ కలిసి నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. శనివారం వారు బీరంగూడ డివిజన్‌లోని పలు కాలనీల్లో సుడిగాలి పర్యటన చేసి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిప దికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**కాలనీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ:**
ఎమ్మెల్యే జిఎంఆర్, నందారం నరసింహ గౌడ్‌లు బల్దియా అధికారులతో కలిసి గ్రీన్ మెడోస్, వందనపురి, జయలక్ష్మి నగర్, రాఘవేంద్ర, మారుతీ నగర్, సృజన లక్ష్మీ నగర్ కాలనీలలో పర్యటించారు. మున్సిపాలిటీ సైబరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం కావడంతో తలెత్తిన నిధుల సమస్య పరిష్కారానికి కార్పొరేషన్ కమిషనర్‌తో చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.గ్రీన్ మెడోస్: ఓపెన్ జిమ్, డివైడర్, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు హామీ ఇచ్చారు.రాఘవేంద్ర కాలనీ: పోచమ్మ కుంట అభివృద్ధికి రెవెన్యూ, నీటిపారుదల శాఖలతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు.జయలక్ష్మి నగర్: ఫేజ్-×× లో సొసైటీ భవనాన్ని వారు ప్రారంభించారు.

**అయ్యప్ప ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం:**
బీరంగూడ గుట్టపై నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే జిఎంఆర్, నరసింహ గౌడ్ పరిశీలించారు. ఆలయ నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు తన వంతుగా సొంత నిధులను అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**ఇసుక బావి - బిహెచ్ఈఎల్ రోడ్డు పనుల వేగవంతం:**
ఇసుక బావి బ్రిడ్జి నుండి బిహెచ్ఈఎల్ బస్ డిపో వరకు చేపట్టిన సీసీ రోడ్డు పనులను వారు స్వయంగా పరిశీలించారు. బిహెచ్ఈఎల్ అధికారుల అభ్యంతరాల నేపథ్యంలో పనులు ఆగిపోవడంపై స్పందిస్తూ, ప్రజా సౌకర్యం కోసం నిర్మిస్తున్న ఈ రోడ్డును వారం రోజుల్లో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏవైనా అడ్డంకులు వస్తే అధిగమించడానికి సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏడి సంజయ్, జలమండలి డిజిఎం శివ, విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ , మాజీ కౌన్సిలర్స్ కృష్ణ,స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కోఆప్షన్ నెంబర్ యూనుస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కొల్లూరు గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, ప్రమోద రెడ్డి, జగదీష్,దాసు యాదవ్, భాస్కర్ రెడ్డి, లింగం గౌడ్, జ్ఞానేశ్వర్, శ్యామ్,శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రఘుపతి రెడ్డి, రాఘవేంద్ర కాలనీ సొసైటీ అధ్యక్షుడు మల్లేష్, జనార్ధన్ రెడ్డి, గోపి, జనార్ధన్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బీరంగూడ డివిజన్‌లో అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి : జోనల్ కమిషనర్‌కు శశిధర్ రెడ్డి వినతి



**అమీన్‌పూర్, జూన్ 06:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీరంగూడ (డివిజన్-270)లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్‌లోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా తయారైందని పేర్కొన్నారు. సరైన రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్యలు మరింత జటిలంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే వరకు పోరాడుతామని శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు స్పందించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, మల్లేష్, కృష్ణ యాదవ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో బీరప్ప దేవాలయం నిర్మాణానికి భూమి పూజ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్



**రామచంద్రాపురం, జూన్ 06:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన బీరప్ప స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. స్థలం అంశంలో వివాదాలు తలెత్తకుండా బిహెచ్ఎల్ యాజమాన్యంతో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అంజయ్య, పుష్ప , కురుమ సంఘ అధ్యక్షుడు తొంట నరసింహ,ఊరెళ్ళ రాజు, కరికే కుమార్, ఒగ్గు రవి, బుర్గడ శీను, ఆలూరి లక్ష్మణ్, మహేష్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, కురుమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నవరం భూపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్ దంపతులు





**రామచంద్రపురం, జూన్ 06:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రొటెం చైర్మన్ శ్రీ వెన్నవరం భూపాల్ రెడ్డి, శ్రీమతి గీతా భూపాల్ రెడ్డి దంపతులు తమ 60వ వివాహ వార్షికోత్సవం (షష్టిపూర్తి) సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు (కేసీఆర్), శ్రీమతి శోభా దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు భూపాల్ రెడ్డి దంపతులకు శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో కొనసాగాలని ఆకాంక్షించారు.

**పార్టీకి సేవలను కొనియాడిన కేసీఆర్:**
భూపాల్ రెడ్డి కుటుంబం పార్టీ పట్ల చూపుతున్న విధేయతను, పార్టీ బలోపేతానికి అందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వెన్నవరం కుటుంబానికి పార్టీలో సముచితమైన గౌరవం, రాజకీయ బాధ్యతలు మరియు ఉన్నత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వి. ఆదర్శ్ రెడ్డి, భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, భూపాల్ రెడ్డి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లల లకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం టవర్ ఎక్కిన తండ్రి



**చేగుంట జూన్ 06, మెదక్ టుడే న్యూస్** తన కొడుకు,కోడలుకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం టవర్ ఎక్కిన తండ్రి, వివరాల ప్రకారం చేగుంట మండలం పోలంపల్లి గ్రామనికి చెందిన మారబోయిన నర్సిములు (55)మాజీ ఉపసర్పంచ్ 2015 సంవత్సరంలో తమ గ్రామ శివారులో ఉన్న ఎంఎస్ఎన్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ మరణించారు, అప్పటినుండి తనకు న్యాయం జరిగే లేదని, తన కొడుకు, కోడలికి, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని, అలాగే తన గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని మొండికేసి కూర్చున్నారు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, రామయంపేట్ ఫైర్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు,వారితో మాట్లాడగా తనకు న్యాయం జరిగే వరకు దిగినని మొండికేసి కూర్చున్నారు,

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్

**- మహిపాల్ కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుంది**
**- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్**





**మెదక్,జూన్,6,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
నిన్న రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో శివంపేట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ మహిపాల్ రోడ్డు ప్రమాదంలో లారీని ఢీకొనడంతో దురదృష్టవశాత్తు మృతి చెందారు. జరిగిన ఈ విషాద ఘటన జిల్లా పోలీసు శాఖను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మహిపాల్ 2024లో పోలీసు శాఖలో చేరి, సుమారు సంవత్సరం పాటు క్యూఆర్టీ ( క్యూఆర్ టి) లో విధులు నిర్వహించారు. అనంతరం కొద్ది రోజుల క్రితమే బదిలీపై శివంపేట్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. తన స్వల్ప సేవా కాలంలోనే అంకితభావం, క్రమశిక్షణ, విధి నిర్వహణలో నిబద్ధతతో సహచరుల అభిమానాన్ని సంపాదించారు. విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ మహిపాల్ స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.మహిపాల్ అకాల మరణం పోలీసు శాఖకు తీరని లోటని అధికారులు, సిబ్బంది పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన కర్తవ్యనిష్ఠను స్మరించుకుంటూ నివాళులర్పించారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ప్రార్థిస్తూ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# ఇసుక అక్రమ రవాణాపై మంత్రి వివేక్ సీరియస్



**హైదరాబాద్, జూన్6 :** ఇసుక ఆదాయం పెంపుపై టీజీఎండీసీ అధికారులతో మంత్రి వివేక్ వెంకటస్వామి సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై మంత్రి వివేక్ వెంకటస్వామి సీరియస్ అయ్యారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లారీల కదలికలపై 24ఇ7 పర్యవేక్షించాలని హుకుం జారీ చేశారు. ఇసుక నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని దిశానిర్దేశం చేశారు.అలాగే, సాండ్ బజార్ల పనితీరుపై మంత్రి వివేక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కీలక ఖనిజాల అన్వేషణ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖనిజ వనరుల సమర్థ నిర్వహణకు అమలు చేసే వ్యవస్థను పటిష్ఠం చేయాలని సూచించారు. అక్రమ మైనింగ్ నియంత్రణ చర్యలను మంత్రికి.. టీజీఎండీసీ అధికారులు వివరించారు. రాష్ట్ర ఖనిజ రంగంలో ఆదాయ వృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు

# రూ.12వేలతో ఎలక్ట్రికల్ పవర్ టిల్లర్ కరీంనగర్ ఇంజినీరింగ్ విద్యార్థుల రూపకల్పన

**కరీంనగర్ :** ఆధునిక వ్యవసాయంలో యంత్రాల వినియోగం అనివార్యమైంది. విత్తనం వేసింది మొదలు పంట చేతికి వచ్చే వరకు సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. అయితే, ప్రస్తుత డీజిల్, పెట్రోల్ ఆధారిత యంత్రాల వల్ల కాలుష్యం పెరిగిపోవడమే కాకుండా రైతులకు ఖర్చులూ భారమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి ఎలక్ట్రిక్ పవర్ టిల్లర్‌ను రూపొందించారు. పర్యావరణానికి కాలుష్యం లేకుండా రైతులకు అధిక పెట్టుబడి కాకుండా తయారుచేసిన ఈ ఆవిష్కరణ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.తక్కువ వ్యయంతో అన్నదాతకు అండగా : పూర్తిగా విద్యుత్తు శక్తితో నడిచే పవర్ టిల్లంను తయారు చేసిన విద్యార్థులది కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ మండలం సింగాపూర్ కమలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్?కిట్స్) ఇంజినీరింగ్ కళాశాలలోని మెకానికల్ విభాగానికి చెందిన విద్యార్థులు. తక్కువ ఖర్చుతో, ఎక్కువ పనిచేసేలా రైతులకు ఉపయోగపడే పవర్ టిల్లర్‌ను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ యంత్రంతో



ఆధునిక వ్యవసాయం మరింత సులువవుతుందని విద్యార్థులు చెబుతున్నారు."దీన్ని రూపొందించడానికి ప్రధాన కారణం దీని నుంచి వాతావరణ కాలుష్యం ఉండదు. కాంపాక్ట్? సైజ్‌లో ఉండటంతో ట్రాక్టర్ వెళ్లలేని ప్రాంతానికి కూడా వెళ్లగలదు. ఇందులో డీసీ బ్యాటరీలను అమర్చాం. ఇది చైన్ డ్రైవ్ మెకానిజం ద్వారా పనిచేస్తుంది. వేగాన్ని నియంత్రించడానికి రెగ్యులేటర్? వినియోగించాం. ఈ యంత్రం ఒక్కసారి ఛార్జ్ చేస్తే మూడు గంటల దాకా పనిచేస్తుంది. ఈ టిల్లర్‌తో గంటకు ఎకరం దాకా దుక్కి నేలను చదును చేయవచ్చు. ఇది బ్యాటరీ ఆధారంగా నడుస్తుంది. సోలార్ ప్యానెల్ అమర్చితే ఛార్జ్ చేసే అవసరం కూడా లేకుండా కూడా టిల్లర్? పనిచేస్తుంది" – మాకు ప్రోత్సహిస్తే వీటిని అప్డేట్ చేయగలం – మండ అర్జున్, ఫైనల్ ఇయర్ మెకానికల్ ఇంజినీర్, కిట్స్ కలుపు నివారణకు అనువుగా : ట్రాక్టర్?తో పోల్చుకుంటే ఈ టిల్లర్ తక్కువ శబ్ధంతో నడుస్తుంది. భారీ వాహనాలు పనిచేయలేని చోట కూడా ఈ యంత్రాన్ని అవలీలగా ఉపయోగించవచ్చు. అంటే పంట ఏపుగా పెరిగిన తర్వాత పొలంలో ట్రాక్టర్ ప్రవేశించలేదు. ఈ సమయంలో కలుపు నివారణకు ఈ మెషీన్ చాలా అనువైంది. ప్రయోగాత్మకంగా ప్రదర్శించిన టిల్లర్‌తో మంచి ఫలితాలు కనిపించాయని కళాశాల ప్రిన్సిపల్ శంకర్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ విభాగాధిప తి సతీష్ విద్యార్థులను అభినంది స్తున్నారు." డెవలప్‌మెంట్ ఆఫ్ పోర్టబుల్‌మినీ ఎలక్ట్రిక్ పవర్ టిల్లం మెషీన్ పేరుతో మేము ఈ యంత్రాన్ని రూపొందించాం. గతంలో రైతులు పొలాన్ని చదును చేసేందుకు సంప్రదాయ పద్ధతులను అనుసరించేవారు. దీని ద్వారా ఎక్కువ సమయం పాటు అధికంగా శ్రమించాల్సి వచ్చేది. క్రమేణా ట్రాక్టర్లు వచ్చాయి. వీటిని రైతులందరికీ వినియోగించే తాహతు లేదు. అంతేకాకుండా దీని నుంచి వాయు, శబ్ద కాలుష్యం అవుతుంది. దీన్ని అరికట్టాలని మేము ఎలక్ట్రిక్ కల్టివేషన్ యంత్రాన్ని ఆవిష్కరించాం. ఇది నేలను చదును చేయడమే కాకుండా విత్తనాలు నాటడానికి, తోట పనులకు కూడా ఉపయోగపడుతుంది. ఈ టిల్లర్ పరిమాణం చిన్నగా ఉండటంతో ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు" – జి. మల్లయ్య, మెకానికల్ ఇంజినీరింగ్? ప్రొఫెసర్, కిట్స్ప్రోత్సాహం లభిస్తే మరిన్ని యంత్రాలు : కేవలం రూ.12వేల ఖర్చుతో తయారు చేసిన ఈ యంత్రం ద్వారా రైతులకు శ్రమ, పనిభారం, పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని విద్యార్థులు వివరిస్తున్నారు. నేలను దున్నడం దగ్గర నుంటి ప్రతి పనిలోనూ రైతులకు ఉపయోగపడే ఈ మల్టీ పర్పస్? ఆవిష్కరణ తమకు పేరు తెచ్చిపెట్టిందనీ, సహకారం అందిస్తే మరిన్ని యంత్రాలను తయారు చేస్తామని విద్యార్థులు చెబుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు శిక్ష పడాల్సిందే

**హైదరాబాద్, జూన్ 6:**



ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజర య్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రో ల్ సెంటర్‌లో కిరణ్ స్టేట్‌మెంట్‌ను సిట్ అధికా రులు రికార్డ్ చేశారు. గతంలో చామల ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తించింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహ రచనలో కిరణ్ కుమార్ కీలక పాత్ర పోషిం చారు. ఎన్నికల వ్యూహాలను పసిగట్టేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వారి ఫోన్లను అక్ర మంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సిట్ విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. సిట్ ఈరోజు తనను బాధితుడిగా విచారణకు పిలిచిందని అన్నారు. తాను మీడియా కమిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఫోన్ ట్యాప్ అయ్యిందని సిట్ అధికారులు చెప్పారని ఎంపీ తెలిపారు. ఆనాడు బీఆర్ఎస్ సొంత పార్టీ మంత్రుల ఫోన్‌లు కూడా ట్యాప్ చేసినట్లు తెలిపారు. 'జులై 30న నా ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తించింది. జులై 30 నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు నా ఫోన్ ట్యాప్ అయింది' అని ఎంపీ వెల్లడించారు. నిజాం పాలనలో నిజాం రాజు.. రజాకార్లపై కూడా ఇంతలా నిఘా పెట్టి వేధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తన ఐఫోన్‌కి అలర్ట్ వచ్చిందని.. అయితే అది నార్మల్‌గా వచ్చే అలర్ట్ అని భావించినట్లు చెప్పారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ ముఖ్య నేతలతో మాట్లాడే విషయాలన్నీ తెలుసుకునే వారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వేరే పార్టీకి వెళ్లే వాళ్లని ముందుగానే గుర్తించి బెదిరింపులకి పాల్పడినట్లు ఆరోపించారు.

# జూన్ 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ:

**హైదరాబాద్:** చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి తెలిపారు. ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. చేప ప్రసాదం అనేది ప్రజల విశ్వాసంతో ముడిపడి ఉన్న అంశమని, ఎలాంటి ప్రచారాలు చేయకపోయినా దేశం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని వారు పేర్కొన్నారు. అపోహలకు తావు ఇవ్వకుండా..చేప ప్రసాదం వల్ల ప్రయోజనం పొందిన వారే ఈ కార్యక్రమానికి ప్రచారం చేస్తున్నారని, శాస్త్రానికి అంతుచిక్కని అనేక విషయాలు ఉన్నాయని వారు వ్యాఖ్యానించారు. అందువల్ల అపోహలకు తావు ఇవ్వకుండా ప్రజలు నమ్మకంతో పాల్గొనాలని సూచించారు.చేపపిల్లలు సిద్ధంఈసారి లక్ష మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, అందుకు అనుగుణంగా మూడు లక్షలకు పైగా చేపపిల్లలను సిద్ధం చేసినట్లు తెలిపారు. చివరి వ్యక్తి వరకు చేప ప్రసాదం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు.జూన్ 8వ తేదీ రాత్రి 9 గంటలకజూన్



8వ తేదీ రాత్రి 9 గంటలకు చేప ప్రసాదం పంపిణీ ప్రారంభమై, జూన్ 9వ తేదీ సాయంత్రం వరకు కొనసాగుతుందని వెల్లడించారు. గత సంవత్సరాల కంటే ఎక్కువ సంఖ్యలో కౌంటర్లను ఏర్పాటు చేశామని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అధైర్యపడకండ అలాగే 200 మందికి పైగా మత్స్యశాఖ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# బరాబర్ ఇది మా జాగీరే ఆ భూమిని వెంటనే ప్రభుత్వానికి ఇవ్వాలి'

**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో మరోసారి ప్రకం పనలు రేపుతూ.. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లక్ష్య ంగా తెలంగాణ రక్షణ సేన () అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్‌పై వస్తున్న కోటి చెరువు కబ్జా ఆరోపణలను ప్రస్తావిస్తూ ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జూబ్లీం ిల్స్‌లోని పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో కవిత మాట్లాడుతూ.. 'ఒకవేళ నేను చెరువును ఆక్రమించానని రుజువైతే వెంటనే ఆ భూమిని తెలంగాణ ప్రభుత్వానికి రాసిస్తానని పవన్ కల్యాణ్ గతంలో ప్రగల్భాలు పలికారు. ఇరిగేషన్ శాఖకు సంబ ంధించిన అధికారిక రికార్డులు అది స్పష్టంగా చెరువు శిఖం భూమి అని చెబుతున్నాయి. కాబట్టి పవన్ కల్యాణ్ వెంటనే తన మాట నిలబెట్టుకుని, ఆ భూమిని ప్రభుత్వానికి అప్పగించాలి. అక్కడ అక్రమంగా వేసిన కంటైనర్లు, మట్టిని తక్షణమే తొలగి ంచాలి' అని డిమాండ్ చేశారు.ఈ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనేక అవకతవకలు, తప్పిదాలు దొర్లాయని కవిత ఆరోపించారు.





పవన్ కల్యాణ్ పేరిట జరిగిన రిజిస్ట్రేషన్‌లో కేవలం 3 ఎకరాలు మాత్రమే శిఖం భూమి అని, మిగిలిన 7 ఎకరాలు మాగాణి అని చూపించారని ఆమె పేర్కొన్నారు. అయితే.. ఇరిగేషన్ రికార్డుల ప్రకారం ఆ మొత్తం 10 ఎకరాల భూమి కూడా శిఖం పరిధిలోకి వస్తుందని దీనికి సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారుఇటీవల హైదరాబాద్ వేదికగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తెలంగాణ మీ అయ్య జాగీరా? అంటూ చేసిన వ్యాఖ్యలపై కవిత ఘాటుగా స్పందించారు. 'ఇది బరాబర్ మా జాగీరే.. 1 200 మంది అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల పాటు కడుపు కట్టుకుని పోరాడి తెచ్చుకున్న తెలంగాణ గడ్డ ఇది. ఈ నేల ఇక్కడి ప్రజల సొత్తు. ఇది పవన్ కల్యాణ్ తాతల, ముత్తాతల జాగీరు ఎంతమాత్రం కాదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రాలో సరైన రాజధానిని కూడా నిర్మించుకోలేక, తెలంగాణకు వచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగం ప్రకారం ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయవచ్చునని, కానీ దానికి కనీస నైతికత ఉండాలని హితవు పలికారు. ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్ర పాలకుల వల్లే తెలంగాణ వనరులు దోచుకోబడ్డాయని ఇక్కడి సంస్కృతి మరుగున పడిపోయిందని గుర్తుచేశారు. తెలంగాణలో బీజేపీకి సరైన నాయకులు లేరని, అందుకే పవన్ కల్యాణ్‌ను ముందు పెట్టి రెండు ఓట్లు రాబట్టుకోవాలని చూస్తోందని కానీ రాష్ట్ర ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర వనరులను కాంగ్రెస్ దారుణంగా దోచుకుంటోందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఖు= అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు పాలన నడిచిందని, ఇప్పుడు కూడా రాష్ట్రంలో ఖు= అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి పాలనే నడుస్తోందని విమర్శించారు. గత హయాంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో ఏకంగా తలుపులే తెరిచేశారని ధ్వజమెత్తారు.

# తెలంగాణ నిరుద్యోగులకు గుడ్ న్యూస్ జూన్ 12 నుండి టీజీపీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

**హైదరాబాద్ :**తెలంగాణలోని నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వరుస నోటిఫికే షన్లతో తీపి కబురు అందిస్తోంది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియను వేగవంతం చేసిన టీజీపీఎస్సీ.. కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే మరొక కీలక ఉద్యోగ ప్రకటనను జారీ చేసింది. రాష్ట్ర విద్యాశాఖలో సుదీర్ఘకాల ంగా ఖాళీగా ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్, గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్–1 పోస్టుల భర్తీకి కమిషన్ శుక్రవారం నాడు అధి కారిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు, విదా ్యసంస్థల పర్యవేక్షణను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవా ్యప్తంగా మొత్తం 24 అత్యున్నత స్థాయి ఖాళీ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ గెజిటెడ్ హోదా పోస్టులకు





సంబంధించిన అర్హతల వివరాలను పరిశీలిస్తే.. జులై 1, 2026 నాటికి అభ్యర్థుల వయస్సు కనీసం 18 ఏళ్లు నిండి ఉండాలి. అలాగే గరిష్ట వయోప రిమితిగా 44 ఏళ్లను నిర్ణయించారు. అయితే, తెలంగాణ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, శారీరక దివ్యాం గులకు, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు గరిష్ట వయోపరిమితిలో చట్టబద్ధమైన సడలింపులు వర్తిస్తాయని కమిషన్ స్పష్టం చేసింది. దీనివల్ల వయసఏళ్లను నిర్ణయించారు. అయితే, తెలంగాణ ్స పైబడిన సీనియర్ అభ్యర్థులకు కూడా ఈ పరీక్ష రాసేందుకు సువర్ణావకాశం లభించన ంది.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి కేవలం ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అభ్యర్థులు జూన్ 12 నుండి జులై 19 వరకు కమిషన్ వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. చివరి నిమిషంలో సర్వర్ ఇబ్బందులు తలెత్తకుండా అభ్యర్థులు ముందే దరఖాస్తు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నా రు. ఈ పోస్టులకు సంబంధించిన నిర్దేశిత విద్యా అర్హతలు, పరీక్షా విధానం, సిలబస్, దరఖాస్తు రుసుము, జిల్లాల వారీగా ఖాళీల బ్రేకప్, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాల్సిందిగా టీజీపీఎస్సీ కార్యదర్శి తన ప్రకటనలో ప్రత్యేకంగా కోరారు. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి వెబ్‌సైట్‌లో సమగ్రమైన పీడీఎఫ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా కారుకు

**కామారెడ్డి, జూన్6 :** కామారెడ్డి జిల్లాలో (శనివారం) రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. బిక్కనూర్ మండల ంలోని బస్వాపూర్ సమీప జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు కుటుంబ సభ్యులతో కలిసి కారులో ప్రయాణిస్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన ఓ లారీ గణేశ్ గుప్తా వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన లారీ బిగాల గణేశ్ గుప్తా ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. అనంతరం వాహనం సుమారు 50 మీటర్ల మేర ఈడ్చుకుపోయింది. ప్రమాదం తీవ్రంగా



ఉన్నప్పటికీ కారులో ప్రయాణిస్తున్న మాజీ ఎమ్మెల్యే గణేశ్ గుప్తాతో పాటు ఆయన కుటుంబ సభ్యులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, ప్రయాణికులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# హైదరాబాద్‌లో విషాదం.. లిఫ్ట్ ప్రమాదంలో మహిళ మృతి

**హైదరాబాద్, జూన్6 :** ఖైరతాబాద్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆనంద్ నగర్ కాలనీలో ఉన్న భావన అపార్ట్‌మెంట్స్‌లో లిఫ్ట్ ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా, ఆమెతో ఉన్న మనవడు గాయపడ్డాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ ఆనంద్ నగర్ కా ఖైరతాబాద్ ఆనంద్ నగర్‌లనీలోని భావన అపార్ట్‌మె ంట్స్ (హౌస్ నంబర్: 6–3–627/ఎ)లో లిఫ్ట్‌లో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రాధ (58) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదం అపార్ట్‌మెంట్ 5వ అంతస్తులో జరిగింది. లిఫ్ట్ పూర్తిగా ఆ అంతస్తుకు చేరుకోకముందే బాధితురాలు తలుపు తెరిచింది. దీంతో ఆమె ఒక్కసారిగా లిఫ్ట్ గుంతలో పడిపోవడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. ఆమెతో పాటు ఉన్న 13 నెలల మనవడు జియోల్ గాయపడటంతో వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటన అనంతరం అపార్ట్‌మెంట్ నివాసితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఉనికికి ప్రమాదం

**నిజామాబాద్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ( పాలనలో తెలంగాణ ఉనికికి ప్రమాదం ఏర్పడిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ) ఆందోళన వ్యక్తం చేశారు. కమ్మర్‌పల్లి మండలంలో బీఆర్ఎస్ బాల్కొండ నియోజక వర్గ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టుల వద్దకు సీఎం రేవంత్ రెడ్డి సందర్శనకు వెళుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాలతో లోపాయికారి ఒప్పందం చేసుకుని తెలంగాణలోని నీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం చేయబోతున్నారని ఆరోపించారు. రాష్ట్రంపై



మళ్లీ కుట్రలు మొదలయ్యాయని పేర్కొ న్నారు. రాష్ట్రంలో సీఎం, మంత్రులు కబ్జాలకు పాల్పడు తున్నారని, అవినీతి బాగోతంపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని విమ ర్శించారు. ముఖ్యమంత్రి ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాలతో లోపాయికారి ఒప్పందం చేసుకుని తెలంగాణలోని నీటి ప్రాజెక్టులకు తీరని అనా ్యయం చేయబోతున్నారని ఆరోపించారు. రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని, ధాన్యం తరలించడానికి లారీలు పంపడం లేదని అన్నారు. అక్రమంగా ఇసుకను తరలించడానికి వందలాది లారీలు వస్తున్నాయని ఆరోపించారు. అవినీతి ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నాఅక్రమంగా ఇసుకను తరలించడానికి వందలాది లారీలు వస్తున్నాయని ఆరోపించారు. అవినీతి ప్రభుత్వాన్నిరు. ఈ సమావేశంలో ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, జాజల సురేందర్, జీవన్ రెడ్డి, దావ వసంత, వీజీ గౌడ్, పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..